క్లుప్తంగా

సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే



హబ్సిగూడ: ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి పనుల గురించి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి చర్చించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన కోరినట్లు తెలిపారు.

అయాన్ పరీక్షా కేంద్రం నిర్వాహకులపై ఫిర్యాదు

మల్కాజిగిరి: నీట్ పరీక్ష సందర్భంగా కేంద్రంలో కంప్యూటర్ పనిచేయకపోవడంతో అభ్యర్థి పరీక్షా కేంద్రం నిర్వాహకులపై ఫిర్యాదు చేసింది. ఈ ఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లికి చెందిన డాక్టర్ కరిష్మా ఆదివారం మౌలాలిలోని అయాన్ డిజిటల్ పరీక్షా కేంద్రం (ఐడీజెడ్)లో నీట్ పీజీ పరీక్ష రాసేందుకు వచ్చింది. పరీక్ష రాసే సమయంలో కంప్యూటర్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో పరీక్ష సరిగ్గా రాయలేకపోయానని మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదును పరిశీలిస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

ఆర్థిక సాయం

రామంతాపూర్: రోజు కూలి చేసుకుంటూ జీవనం సాగించే పాశం శివకుమార్ ఇటీవల మృతిచెందాడు. దీంతో రామంతాపూర్ వంశరాజ్ సంక్షేమ సంఘం నేతలు మృతుడి భార్య శ్రీవాణికి రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. సంఘం అధ్యక్షుడు చిటికల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పాయసం గోపాల్, తిరుపతి, బాలస్వామి, గంగాధర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

హుండీ పగులగొట్టి చోరీ

మల్కాజిగిరి: దేవాలయంలో చోరీకి పాల్పడిన ఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. డీఎస్‌ఐ కృష్ణమల్ వివరాల ప్రకారం ఆర్‌కె నగర్‌లో బందరు పోచమ్మ, షిరిడీసాయి బాబా దేవాలయాలు ఉన్నాయి. ఆదివారం తెల్లవారుజామున పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు వచ్చిన పూజారి దేవాలయం ప్రాంతంలో ఉన్న వాచ్‌మెన్ రూమ్ వద్దకు వెళ్లగా బయట తాళం వేసిఉంది. వాచ్‌మెన్ లోపల ఉండటంతో దేవాలయం వద్దకు వెళ్లి చూడగా రెండు దేవాలయాల్లో హుండీలు పగులగొట్టి చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. దేవాలయ చైర్మన్ పద్మారావుకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి వచ్చి పోలీసులకు సమాచారం అందించి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

హబ్సిగూడ: ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురు సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఆదివారం హబ్సిగూడలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం వంటిదన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గద్దం రవికుమార్, రఘుపతిరెడ్డి, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియామకం



వెంకటేష్ యాదవ్‌కు నియామక పత్రం అందజేస్తున్న నందికంటి శ్రీధర్

గౌతంనగర్: మల్కాజిగిరి సర్కిల్ బీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మిర్జాల్‌గూడ వీణపానినగర్‌కు చెందిన తుమ్మట్ల వెంకటేష్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ ఆదివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. పదవి ఇచ్చిన పార్టీ పెద్దలు రేవంత్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి

ఉప్పల్: రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తోందని నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు బద్రుద్దీన్ అన్నారు. వార్డు కార్యాలయంలో సబ్సిడీ కోసం దరఖాస్తు చేసుకున్న వారితో చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

‘మీతో సాక్షి’ అభినందనీయం



హబ్సిగూడలో మీతో సాక్షి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ స్వప్నరెడ్డి

హబ్సిగూడ: ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడలో సాక్షి దినపత్రిక మీతో సాక్షి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. హబ్సిగూడలోని ఆయన నివాసంలో ‘మీతో సాక్షి’ కార్యక్రమాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రధానంగా పెరుగుతున్న కాలుష్యం, వాహనాల రద్దీతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను సాక్షి వాట్సాప్ నంబర్ ద్వారా తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులకు తెలియజేసే విధానం మంచి పరిణామమన్నారు. కార్యక్రమంలో హబ్సిగూడ మాజీ కార్పొరేటర్ బేతి స్వప్నరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, సాక్షి కన్సల్‌టెంట్ రమణకుమార్, సాక్షి బ్రాంచ్ మేనేజర్ క్రాంతికిరణ్, సాక్షి సర్క్యులేషన్ ఇన్‌చార్జి శివకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు



ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డిని సన్మానిస్తున్న చంద్రపురి కాలనీవాసులు

కాప్రా: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. కాప్రా డివిజన్ చంద్రపురి కాలనీలో రూ.2.30 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శనివారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేను స్థానిక నాయకులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు సన్మానించారు. ఇన్‌స్పెక్టర్లు ఉపేందర్‌యాదవ్, భద్రయ్య, కార్పొరేటర్ స్వర్ణరాజ్, కాలనీ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సుంకరి సుశీల్, డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సూడుగు మహేందర్‌రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ మైనార్టీ నాయకులు ఎం.కె.బద్రోద్దీన్, ఏఎస్‌రావునగర్ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి, నాయకులు మోహన్, మల్లారెడ్డి, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే సమస్యలకు పరిష్కారం



సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ వెంకటేశ్‌యాదవ్

బోడుప్పల్: డివిజన్‌లో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపుతామని 23వ డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేశ్‌యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలో గడప గడపకు తిరిగి స్థానికంగా ఉన్న సమస్యలను ఆదివారం ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ సమస్యలు ఉన్నట్లు స్థానికులు తమ దృష్టికి తీసుకొచ్చారని, వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సుడి కృష్ణారెడ్డి, నాగయ్యపల్లి మల్లేష్, మిట్టపల్లి సురేందర్‌రెడ్డి, ప్రవీణ్, చంద్రశేఖర్, రాజేందర్, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



మౌలాలి: మల్కాజిగిరి ఆరే కటిక సంఘం ఆధ్వర్యంలో యశోద ఆస్పత్రి సహకారంతో ఓల్డ్ సఫిల్‌గూడలోని భజన్ మండలిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. జనరల్, బీపీ, ఆర్‌బీఎస్, ఈసీజీ, టూడీ ఈకో, కార్డియాలజీ, ఆర్థోపెడిక్ పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ శివానీగొలికర్, గొలికర్ రవీందర్, సంఘం అధ్యక్షులు గొలికర్ శైలేందర్, అశోక్, దినేష్, ఆనంద్, శివాజీ, సత్తయ్య, మొగులయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మానవీయ విలువలు బోధించాలి



రామంతాపూర్: కార్డినల్ గ్రాఫిక్స్ స్కూల్ వార్షికోత్సవాన్ని ఆదివారం స్థానిక లింగారెడ్డి గార్డెన్‌లో నిర్వహించారు. వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు మానవీయ విలువలను బోధించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల్లో జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య కార్మికుల పరిస్థితిని వివరించే ప్రదర్శన ఆకట్టుకుంది. స్కూల్ చైర్మన్ సోదరుల మధుసూదన్, డైరెక్టర్ ధనలక్ష్మీ, ప్రిన్సిపల్ జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ సదస్సును జయప్రదం చేయండి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తూ..

అల్వాల్: సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 12వ తేదీన జరిగే ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పిలుపునిచ్చింది. అల్వాల్‌లో ఆదివారం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, కొత్వాల్ దయానంద్, వీరస్వామి, రాంబాబు, శ్రీనివాస్‌గౌడ్, రమేష్‌గౌడ్, మధు, యాసిర్, కుమార్, నాగార్జున, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

యాప్రాల్‌లో ఎక్కడి సమస్యలు అక్కడే..



సమస్యలు తెలుసుకుంటున్న నందికంటి శ్రీధర్

అల్వాల్: యాప్రాల్‌లో సమస్యల పరిష్కారం శూన్యమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. యాప్రాల్‌లో ఆదివారం జరిగిన హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా యాప్రాల్, ఎరుకలబస్తీ, కిందిబస్తీ, యాదవ్‌నగర్ ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలమయ్యారన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు జరిగిన మేలు ఏమీలేదన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, నర్సింహ, రాజలింగం, అశోక్‌రెడ్డి, డోలి రమేష్, పాండు, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వర్క్‌షాప్

అల్వాల్: అల్వాల్ లయోలా కాలేజీలో రెండు రోజులుగా జరుగుతున్న అనన్సియో బీకాం-2023 నిర్వహించిన మీడియా అడ్వర్టైజింగ్ వర్క్‌షాపు ఆదివారం ముగిసింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీసీసీ అలెక్స్ థామస్ మాట్లాడుతూ జీవితంలో క్రమశిక్షణ, అభిరుచి ఉంటేనే ముందుకు సాగుతారన్నారు. మార్కెటింగ్‌లో పోటీతత్వం పెరిగిందని, అందుకు తగ్గట్టుగా వ్యూహాన్ని మార్చుకోవాల్సి ఉంటుందన్నారు. అంజనీకుమారి రచించిన నోవల్ ఐడియాస్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ స్టీఫెన్‌సన్, డాక్టర్ జోజిరెడ్డి, అమరరావు తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించాలని వినతి



అల్వాల్: గాయత్రినగర్ కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెంకటాపురం కార్పొరేటర్ సబితాకిషోర్ అన్నారు. కాలనీవాసులు ఆదివారం కార్పొరేటర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రోడ్డు నంబర్-4లో సీసీ రోడ్డు వేయాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. నందగోపాల్, విష్ణు, బబ్లు, ప్రసాద్, విజయ్, ఆనంద్ ఉన్నారు.

నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఉప్పల్ సీఐ గోవిందర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్: ప్రజల సహకారంతోనే నేరాలు అదుపులో ఉంటాయని ఉప్పల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గోవింద్ రెడ్డి తెలిపారు. ఉప్పల్ డివిజన్ సత్యనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. కొత్త వ్యక్తుల పట్ల కాలనీవాసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాలనీ అధ్యక్షుడు పోగుల ఎల్లారెడ్డి, పోగుల దయాకర్ రెడ్డి, కాలనీ ప్రతినిధులు ఉన్నారు.

ఘనంగా సాయన్న జయంతి



సాయన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్థానికులు

అల్వాల్: దివంగత ఎమ్మెల్యే సాయన్న జయంతి వేడుకలను బొల్లారం మార్కెట్ వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సుధాకర్, ఎర్వేష్‌యాదవ్, సురేందర్‌రెడ్డి, ప్రకాష్, జనార్దన్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో దాహార్తి తీర్చేందుకు చల్లటి నీరు

కాప్రా: చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రీపురం చౌరస్తాలో బీఎల్‌ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. బీఎల్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి ఆదివారం ప్రారంభించారు. వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు చల్లటి తాగునీరు అందించాలని ఫ్రిడ్జ్‌తో కూడిన చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నగరంలో ఎక్కడా లేనివిధంగా అధిక ఖర్చుతో కూడుకున్న 2 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన చలివేంద్రం ద్వారా నీటిని సరఫరా చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఎల్‌ఆర్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్, నాయకులు హనుమంత్ నాయక్, రాఘవరెడ్డి, మహేందర్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, యాదిరెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చక్రీపురంలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బండారి లక్ష్మారెడ్డి

ఓటు చైతన్యంతోనే రాజ్యాధికారం



జ్ఞానమాల కార్యక్రమంలో స్వర్ణకౌర్

బోడుప్పల్: ఓటు చైతన్యంతోనే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యమని కాన్షీరాం సోదరి స్వర్ణ కౌర్ అన్నారు. బోడుప్పల్‌లో అంబేడ్కర్ ఆశయ సాధన సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి 211 వారాలుగా చేపడుతున్న జ్ఞానమాల కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ దళిత బహుజనులతో పాటు సమాజ అభ్యున్నతికి కృషి చేసిన మహా నేతన్నారు. ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి మన సమాజం నుంచి రావడం అదృష్టంగా భావించాలన్నారు. సంఘం అధ్యక్షుడు నత్తి మైసయ్య, కాన్షీరాం సోదరి కుమారుడు రవీందర్ సింగ్, సోదరి కుమారుడు లగ్వీర్ సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు నత్తి జంగమ్మ పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో..

మల్లాపూర్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసే కార్యక్రమం 336 ఆదివారానికి చేరుకుంది. కార్యక్రమానికి కాన్షీరాం సోదరి స్వర్ణకౌర్ ముఖ్య అతిథిగా హాజరై పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు పర్నాటీ వెంకట్ ప్రసాద్, కార్యదర్శి కర్రె శంకర్, ముఖ్య సలహాదారులు పీజీ సుదర్శన్, నరసింహ, పర్నాటీ నరేందర్, ఈశ్వర్, విజయ్ కుమార్, మోహన్‌రావు, లక్ష్మణ్, జితేందర్, వెంకన్న, సృజన, కౌసల్య, మీనా ఉన్నారు.

మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి



మాట్లాడుతున్న సోమేష్‌కుమార్

రామంతాపూర్: రామంతాపూర్ మౌంట్ ఫోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్ ప్రాంగణంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. నగరంలోని ఇళ్లలో పని చేసే మహిళా కార్మికులు, మురికివాడల్లో నివసించే మహిళలు, ట్రాన్స్‌జెండర్లు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్‌కుమార్ మాట్లాడుతూ ఏ దేశంలో అయితే మహిళలు సాధికారత సాధించి ఆర్థికంగా బలపడతారో ఆ దేశం అభివృద్ధిలో ముందంజలో ఉంటుందన్నారు. జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య విభాగంలో పనిచేసే మహిళలకు ఇంకా అనేక సౌకర్యాలు, వేతనాలు పెంచే అవసరం ఉందని, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత సంజయ్ కాకర్ల, మౌంట్‌ఫోర్ట్ ఇనిస్ట్యూట్ డైరెక్టర్ వర్గీస్ టేక్‌నాథ్, తెలంగాణ, ఏపీ మానవ హక్కుల వేదిక కన్వీనర్ జీవన్‌కుమార్, ట్రాన్స్‌జెండర్ హక్కుల కార్యకర్త రచన పాల్గొన్నారు.

ఉప్పల్‌లో సైక్లథాన్




ఉప్పల్: ఉప్పల్ ప్రాథమిక వైద్య కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించిన సైక్లథాన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి డా.పుట్ల శ్రీనివాస్ ప్రారంభించారు. విధిగా వ్యాయామం, యోగా, నడక వంటివి చేయాలని సూచించారు. జిల్లా ఉప వైద్యాధికారి డా.నారాయణ రావు, టీఎక్స్ ఆస్పత్రి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీకాంత్, డా.మంజుల, సూపర్‌వైజర్ బోగ ప్రకాష్ పాల్గొన్నారు.

యువకుడిపై కార్పొరేటర్ అనుచరుల దాడి

మేడిపల్లి: సోషల్ మీడియాలో పోస్టు చేసినందుకు ఓ యువకుడిపై కక్ష పెంచుకున్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్ కె.సుభాష్‌నాయక్ అనుచరులు దాడి చేసి గాయపరిచిన ఘటన మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. బాధితుడు ఆర్.శ్రీనివాస్ నాయక్ వివరాల ప్రకారం.. మేడిపల్లిలోని ఓ రియల్‌ఎస్టేట్ కార్యాలయం వద్ద ఆదివారం మాట్లాడుతుండగా 2వ డివిజన్ కార్పొరేటర్ కె.సుభాష్‌నాయక్ అనుచరులై శివ, గోపి అక్కడికి చేరుకొని దుర్భాషలాడటమే కాకుండా అకారణంగా దాడి చేశారన్నారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్‌కు పరుగులు పెట్టగా తలకు గాయాలైన శ్రీనివాస్‌నాయక్‌ను మేడిపల్లి పోలీసులు ఓ ప్రైవేటు అనుపత్రికి తరలించారు. దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి పలువురు కోరారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతడిని పరామర్శించారు.

చిన్నతనం నుంచే పరిశోధనలు చేయాలి



సైన్స్ ఫెయిర్‌ను తిలకిస్తున్న డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మిరవిగౌడ్

బోడుప్పల్: విద్యార్థులు చిన్నతనం నుంచే మానవాళికి ఉపయోగపడేలా పరిశోధనలు చేయాలని బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మిరవిగౌడ్ అన్నారు. చెంగిచర్ల క్రాంతి కాలనీలోని బీఎంఆర్‌ఎస్ గ్రామర్ హైస్కూల్‌లో నిర్వహించిన ఉద్భవ్ 2022-23 పేరుతో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్పొరేటర్లు బింగి జంగయ్యయాదవ్, కొత్త చందర్‌గౌడ్, సామల పవన్‌రెడ్డి, బీఎంఆర్‌ఎస్ స్కూల్స్ డైరెక్టర్ బొప్పిడి సువర్ణ మల్లారెడ్డి, కరస్పాండెంట్ బొప్పిడి జయపాల్‌రెడ్డి, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీసేందుకే..



వైజ్ఞానిక ప్రదర్శనలో కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి

బోడుప్పల్: విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ నిర్వహించిన సైన్స్ ఫెస్ట్‌కు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు ఉన్నారు.

బచ్‌పన్ స్కూల్‌లో..

బోడుప్పల్: బోడుప్పల్ బచ్‌పన్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డేని వైభవంగా నిర్వహించారు. పాఠశాల రీజనల్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ రూపారెడ్డి హాజరయ్యారు. డైరెక్టర్ కౌశిక్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో శ్రీకాంత్‌రెడ్డి



ఉప్పల్ సెయింట్ మార్క్స్ పాఠశాల వార్షికోత్సవం

ఉప్పల్: ఉప్పల్ సెయింట్ మార్క్స్ హైస్కూల్ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ సమీర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వీ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో..



చిలుకానగర్ ఎస్‌వీ మోడల్ స్కూల్‌లో..

చిలుకానగర్ ఎస్‌వీ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ అలరించింది. కరస్పాండెంట్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.